


## 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీ పోతా..

# మీకేంది బాధ

**మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్**



**హైదరాబాద్, మార్చి 10 నవభూమిప్రతినిధి:** అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. మనోహర్ లాల్ కట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఇచ్చామని మోడీ అన్నారని.. అదే ఇవ్వమని అంటున్నామన్నారు. జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోందని.. కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుందని ప్రశ్నించారు. భూసేకరణ అడ్డుకుంటుంది ఈటల, లక్ష్మణ్ అని ఆరోపించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నేతలే అని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతానన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీకి వెళ్తానని సీఎం తెలిపారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావల్సినవి తెచ్చుకుంటానన్నారు .రాష్ట్రానికి కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకొని వచ్చినట్లు తెలిపారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.

**కేసీఆర్‌కు బలుపు...**

'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. అది తప్ప ఏం చేయలేదు.. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోషపడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు

## తెలంగాణలో మారుతున్న రాజకీయం..

# కలిసొచ్చేదెవరికి

**హైదరాబాద్, మార్చి 10 నవభూమిప్రతినిధి:**ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయ పరిణామాలు రానున్న రోజుల్లో మారబోతున్నాయా అనే చర్చ మొదలైంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ ఓడి, బీజేపీ గెలవడంతో ఇక తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనంటూ కమలం నేతలు ప్రకటిస్తున్నారు. ప్రభుత్వంపై తక్కువకాలంలోనే ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ ప్రచార చేస్తోంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపొందిందని, రెండు పార్టీలు కలిసి తమపై కుట్ర చేసినా తమకు గణనీయమైన సంఖ్యలో ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. పోటీచేసిన ఒక స్థానంలో కాంగ్రెస్ పరాజయం చవిచూసింది. ఓవైపు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మడం లేదని, రానున్న రోజుల్లో తామే ప్రత్యామ్నాయం అంటూ కమలం నేతలు చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ద్వారా బీజేపీ బలపడిందా.. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందా.. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మారబో తున్నాయా.. మార్పులు వస్తే భవిష్యత్తులో ఏ రాజకీయపార్టీకి కలిసొస్తుందనే చర్చ జరుగుతోంది గెలుపుతో ఉత్సాహం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ శ్రేణులు మంచి ఉత్సాహంతో ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఊపుతో పనిచేసేందుకు హైకమాండ్ కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు తాము మాత్రమే ప్రత్యామ్నాయమనే అభిప్రాయం ప్రజల్లో వచ్చేలనే పక్కా ప్లాన్‌తో బీజేపీ నేతలు ముందుకెళ్తున్నారు. అయితే ఇది బీజేపీకి అంత ఈజీ కాదనే అభిప్రాయాన్ని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలవడంతో పాటు జీహెచ్ఎంసీలో సత్తా చాటిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చతకిలపడింది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో బీజేపీ రన్నింగ్ రేసులో వెనక్కి వెళ్లిపోయిదనే ప్రచారం జరిగింది. దీంతో 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ 8 శాసనసభస్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుని, 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడం బీజేపీకి ప్లస్ పాయింట్‌గానే చెప్పుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో గతంతో పోలిస్తే బీఆర్ఎస్ బలం కొంతమేరకు తగ్గిందనే చర్చ సాగుతోంది. బీజేపీ బలపడుతున్నప్పటికీ రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను ఓడించే స్థాయిలో ఆ పార్టీ బలం పెంచుకోగలదా.. లేకుంటే బీఆర్ఎస్ తన బలాన్ని పెంచుకుని కాంగ్రెస్‌కు సవాల్ విసురుతుందా అనేది వేచి చూడాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల స్థానంలో బీజేపీ ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన అంజిరెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టింది. గెలుచుకోగలిగింది.

## మేము అప్పుడే ప్రపోస్ చేశాం..

# బీజేపీ అడ్డుకుంది



**హైదరాబాద్, మార్చి 10:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు.

రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. కేసీఆర్ వస్తారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు.

# బీహెచ్‌ఈఎల్‌లో సీఐఎస్‌ఎఫ్ 'రైజింగ్ డే' వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈడీ కెబి రాజా

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 10:** కేంద్ర పారిశ్రామిక భద్రత దళం (సిఐఎస్‌ఎఫ్) 56వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు రామచంద్రాపురంలోని భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థ (బీహెచ్‌ఈఎల్)లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐఎస్‌ఎఫ్ కమాండెంట్ మంజీత్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన రైజింగ్ డే కవాతు అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీహెచ్‌ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.భరణీధర్ రాజా సిఐఎస్‌ఎఫ్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థకు భద్రతను కల్పించడంలో సిఐఎస్‌ఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని ఈడీ ప్రశంసించారు. ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వరంగ సంస్థలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, ప్రతిష్టాత్మకమైన తాజ్ మహల్, ప్రముఖ పరిశ్రమలు, జాతీయ ఖ్యాతి గడించిన ప్రైవేట్ పరిశ్రమలకు భద్రత కల్పించడంలో సిఐఎస్‌ఎఫ్ అత్యంత కీలకంగా మారిందని కమాండెంట్ మంజీత్ కుమార్ తెలిపారు. భద్రతా దళం సిబ్బంది ఆయుధాలతో తమ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. అంతకు ముందు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారిని ఈడీ, కమాండెంట్ సత్కరించి అభినందించారు.





## సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహణ



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** సోమవారం రోజున ఉదయం 10 గంటలకు హయత్ నగర్ మండల కేంద్రంలో పౌరందస్వామి ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి హయత్ నగర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే తన జీవిత కాలంలో సనాతవాదులను ఎదిరించి తాను 1848 సంవత్సరంలో స్వయంగా విద్యా సంవత్సరం నెలకొల్పి ఆడపిల్లలకు చదువులను సాధారణం చేసింది ఆమె తన జీవిత కాలమంతా ఆడపిల్లల చదువు కోసం ఇతర సామాజిక సేవల కోసం విశేషంగా కృషిచేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే ఈనాడు మహిళలు అనేక రంగాలలో గొప్పగా రానిస్తున్నారు అంటే దానికి కారణం ఆనాడు ఆ మహాతల్లి చేసిన త్యాగ ఫలితమే తప్ప మరొకటి కాదు అని కొని ఆడారు ఆ మహాతల్లికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు దాసరి ముని శ్రీధర్ ముదిరాజ్ పిట్టల జంగ ముదిరాజు క్యా దాస్ సతీష్ కందాడి నరసింహ ఒంజరి బాబి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన ట్రస్ట్ చైర్మన్‌గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కొప్పుల నర్సింహారెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన ట్రస్ట్ చైర్మన్‌గా జిహెచ్ఎంసి బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ కమిటీ సభ్యులుఅంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సహాయ సహకారాలు అందిస్తానని తెలుపడం జరిగింది. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పిస్తానని అన్నారు.ఎం నరసింహారెడ్డి. సాయినాథ్ కొప్పుల ఉపేందర్ రెడ్డి. ఎమ్ రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, సత్తయ్య, డి ఎస్ రామరావు , ప్రదీప్ కుమార్. కే జగన్ మోహన్ రెడ్డి జి రవీందర్ రెడ్డి బి రత్నాచారిలను ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ వల్ల నష్టపోతున్న నిజమైన లబ్ధిదారులు

**టేకులపల్లి మార్చి 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇప్పుడు యాప్ లో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 అని విభజించడం వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను ప్రామాణికంగా చేసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారు. కావున క్షేత్ర స్థాయిలో పరిశీలించి అభివృద్ధి ఫలాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు చేరేలా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అలాగే ఎల్ 3 లో ఉన్న కొంత మంది గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారని, వారిని అనర్హులుగా ప్రకటించడం జరిగింది

# సీసీ కెమెరాల పర్యవేక్షణలో అయ్యప్ప కాలనీ

- సీసీ కెమెరాల దాత మల్లీశ్వర్ రెడ్డి
- ముఖ్యఅతిథిగా హాజరైన హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్
- హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి
- కార్యక్రమ నిర్వహణ అధ్యక్షులు కాలనీ అధ్యక్షులు సూధం కేశవులు





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి**హయత్ నగర్ డివిజన్ అయ్యప్ప కాలనీలో సీసీ కెమెరాలు వీధి దీపాలు ఏర్పాటు చేయడమైనది ఈ ప్రారంభోత్సవానికి హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభం చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అయ్యప్ప కాలనీ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఉంటాయి జిహెచ్ఎంసి నుండి వీధి లైట్లు రాలేదు కేశవులు ఇంటి ముందు నుండి సిసి రోడ్ల నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాను మంచినీటి సమస్యను కూడా పరిష్కారం చేస్తాను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన కాలనీలో చెడు పనులు చేయడానికి అవకాశాలు ఉండవు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది ధైర్యంతో దీమా తో కాలనీవాసులు ఉంటారు అని తెలియజేశారు ఒక సీసీ కెమెరా వందమంది తో సమానం అని కొనియాడారు కాలనీ అధ్యక్షులు సూధం కేశవులు మాట్లాడితూ మా కాలనీలో ఉండే సమస్యలను కార్పొరేటర్ పరిష్కరిస్తానని హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు ఈ కాలనీ వాసులకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో వరుణ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జెల్లా వెంకటేష్, హిమబిందు మేడం జనరల్ సెక్రెటరీ చిన్న మౌని శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి కుమార్, వైస్ ప్రెసిడెంట్ కేవీయన్ రెడ్డి కోశాధికారి భీమయ్య కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కేర్ హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఖైరతాబాద్ మార్చి 10 (ననభూమి ప్రతినిధి)–** కేర్ హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలులి బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. మహిళల బలాన్ని, సాధనలను గౌరవిస్తూ ఆసక్తికరమైన ప్రదర్శనలు, చర్చా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు, సానియా మీర్జా, సుష్మితా సేన్, పీవీ సింధు వంటి ప్రముఖ మహిళలకు అంకితమైన ప్రదర్శనలను ఆవిష్కరించారు. అదేవిధంగా, తెలంగాణ గ్రామీణ మహిళల గౌరవార్థం 10 అడుగుల తెలంగాణా గ్రామీణ మహిళ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సినీ దర్శకురాలు బి.వి. నందినీ రెడ్డి, పద్మశ్రీ డా. మంజుల ఆనగాని (క్లినికల్ డైరెక్టర్ – కేర్ వత్సల్య), ఐపీఎస్ అధికారి ఎస్. రష్మి పెరుమాళ్ (డీసీపీ, నార్త్ జోన్), సినీ నటి దివి వాద్య, సీనియర్ జర్నలిస్ట్ స్వప్న, ప్రముఖ ఆంకాలజిస్ట్ డా. ప్రగ్యా చిగురుపాటి పాల్గొన్నారు. వీరితో పాటు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, వైద్య బృందం, సిబ్బంది ఈ వేడుకలో భాగమయ్యారు. ముఖ్య అతిథి నందినీ రెడ్డి మాట్లాడుతూ, "మహిళల విజయాలను గౌరవించడంతో పాటు, సమాన అవకాశాలు కల్పించే వాతావరణాన్ని రూపొందించడం ముఖ్యం. ఈ తరహా కార్యక్రమాలు మార్పుకు దారి చూపుతాయి' అని తెలిపారు. ఈ సందర్భంగా పద్మశ్రీ డా. మంజుల ఆనగాని మాట్లాడుతూ 'ఆరోగ్యరంగంలో మహిళలు సంరక్షకులుగానే కాకుండా, నాయకులుగా, ఆవిష్కర్తలుగా ఎదుగుతున్నారు. కేర్ హాస్పిటల్స్‌లో, మహిళల సాధనలను గుర్తించి, వారికి అవసరమైన అవకాశాలు అందించే బాధ్యతను మేము నెరవేరుస్తున్నాం' అని అన్నారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, మాట్లాడుతూ, "భారత మహిళలు గతం, వర్తమానం, భవిష్యత్తులో సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నివాళి వారి బలానికి గుర్తుగా నిలుస్తుంది. అని అన్నారుఈ వేడుకకు పలువురు ప్రముఖులు, ఇతర నాయకులు హాజరై, మహిళల సాధనలను ప్రశంసించారు. లింగ సమానత్వం కోసం మరింత కృషి చేయాల్సిన అవసరాన్ని అందరూ గుర్తుచేశారు.

## బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా మద్ది ప్రతాపరెడ్డి





**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి–** బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ నూతన చైర్మన్ గా మద్ది ప్రతాపరెడ్డి ప్రమాణ స్వీకారం చేసారు. బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఆలయ అభివృద్ధి కోసం నూతన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజిఐఐసి ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ హాజరైయ్యారు. అలాగే వీరితో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, భక్తుల సేవలో అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా మద్ది ప్రతాపరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అలాగే కమిటీ సభ్యులు డైరెక్టర్స్ గా యాదగిరి గౌడ్, వీరస్వామి, పోతురాజు ఆశ,గడ్డం జంగారెడ్డి, ఎం. శ్రీనివాస్ గౌడ్,భజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు,పూజారి కృష్ణ, ఎం. వీర మల్లేష్,జి. కోటేశ్వర్ గౌడ్, బి. భాస్కర్ గౌడ్,యు.అశోక్ గౌడ్ ప్రధాన అర్చకులుగా ఎం. శివలింగాలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, భక్తుల సౌకర్యార్థం ఆలయంలో వసతి, నీటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిటీకి సూచించారు. భక్తుల విశ్వాసానికి అర్హమైన విధంగా ఆలయ నిర్వహణ జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు పునరంకితం కావాలి



**కూకట్‌పల్లి, మార్చి 10, (నవభూమి ప్రతినిధి) :** ప్రతి ఒక్కరూ భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు పునరఅంకితం కావాలని తెలంగాణా బీసీ నేతలు అన్నారు. భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి మూసాపేట్ లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, సంతోష్, అవినాష్, టింకు పైల్వాన్, శ్రీకాంత్, లక్ష్మీ నారాయణ, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అనగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు, స్త్రీ సాధికారత కోసం విశేషంగా కృషి చేసిన సావిత్రి బాయి పూలే అని కొనియాడారు

# ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన అద్దంకి దయాకర్

### అభినందనలు తెలిపిన కొప్పిశెట్టి దినేష్ కుమార్



**కూకట్‌పల్లి, మార్చి 10, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దంకి దయాకర్ నామినేషన్ వేశారు. గన్ పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్పిశెట్టి దినేష్ కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరయ్యారు. అద్దంకి దయాకర్ కు దినేష్ కుమార్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంట శ్రీనివాస్ గౌడ్, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎంపీజే ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

**ఖమ్మంనగరం, నవభూమి, మార్చి10:** రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు 9వ రోజుకు చేరిన సందర్భంగా, సోమ వారం ఖమ్మం ఎంపిజే జిల్లా ప్రధాన కార్యాలయంలో, పేద ముస్లిం లకు నిత్యావసర సరుకుల కిట్ లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎంపిజే ఫౌండర్ మెంబర్ , ఆక్స్ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ జాఫర్ మతీన్ హాజరై కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వలె, ఈ సంవత్సరం కూడా రంజాన్ మాసం లో, పేద ముస్లిం లకు నిత్యవసర సరుకులు అందించడం బాధ్యత గా భావిస్తున్నాము. ఎంపిజే ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షం వహించి, శాంతి, న్యాయం కోసం పాటుపాడుతుందని పేర్కొన్నారు.

# భగత్ సింగ్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలి

- ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి





**ఎల్‌బి నగర్ నవభూమి ప్రతినిధి–** ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీల ఆధ్వర్యంలో ఓయూ లో హైదరాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్.నరేష్ రెడ్డి ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కొండ నాగేశ్వర్ ,ప్రొఫెసర్ రాజేష్ నాయక్ , ప్రొఫెసర్ దిప్లా నాయక్ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి హాజరైనారు ఈ సందర్భంగా లిఓయూ రిజిస్టర్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డిలి మాట్లాడుతూ భగత్ సింగ్ లాంటి యువకిశోరాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని కోరినారు. క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. భగత్ సింగ్ త్యాగం గొప్పదని, చెరసాలలు ఉద్యమాలను అపలేవని ఆ తెగువతో విద్యార్థి, యువత సమాజ అభివృద్ధి కోసం ఉద్యమించాలని కొరినారు. ఆనంతరం బ్యాటింగ్ చేసి క్రికెట్ మ్యాచ్ నుప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్.కొండ.నాగేశ్వర్ లి మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం విద్యార్థులు చదవాలని,ఆయన స్ఫూర్తి తో పోరాటం చేయాలని అన్నారు.మతం,కులాలతో ప్రజలను విభజించే రాజకీయాలను యువత వ్యతిరేకించాలని అన్నారు. నార్త్ రాష్ట్రాలలో మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని భగత్ సింగ్ చరిత్ర వక్రీకరిస్తున్నారని అన్నారు.క్రీడలు ఒక వేదికగా ఉపయోగించుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న ఈ క్రీడలు జయప్రదం కావాలని అన్నారు. లిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, టీ.నాగరాజు మాట్లాడుతూ జీవితాన్ని ప్రేమిస్తూ మరణాన్ని ప్రేమిస్తాన్నని తన జీవితాన్ని దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తి తో విద్యార్థులు పోరాటం చేయాలని అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేఖంగా ఉద్యమించాలని అన్నారు.యువతను మత్తులో ఉంచాలని పాలకవర్గాలు అనుకుంటున్నాయని అన్నారు.విద్యలో వస్తున్న అసమానతలపై విద్యార్థులుఉద్యమించాల్సి ఉన్నదని అన్నారు. ఈ ప్రీమియర్ లీగ్ లో లిసీఐటీయూ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ ఎస్ ఎఫ్ ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లెనిన్,అశోక్ రెడ్డి,డీ వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జావేద్,సీఐటీయూ రాష్ట్ర యూనివర్సిటీస్ బాధ్యులు మహేందర్ ఎస్ ఎఫ్ ఐ గర్ల్స్ కన్వీనర్ రమ్య,స్టాలిన్‌లి,తదితరులు పాల్గొన్నారు

# చెరువుల అభివృద్ధికై కోర్టు కేసులు పరిష్కరించాలి

- లింక్ రోడ్లకు సాంకేతిక ఇబ్బందులు తొలగించాలి
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, మార్చి 10:** చందానగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సోమవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగాంధీ మాట్లాడుతూ చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. చెరువుల సుందరీకరణలో భాగంగా పటేల్ చెరువు, గంగారాం పెద్ద చెరువులకు న్యాయపరమైన చిక్కులు ఏర్పడటం వలన కోర్టు పరిధిలో ఉండటంతో పనులకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ వంటి అంశాలు త్వరగా పూర్తయ్యేలా చూసి పనులు ప్రారంభించాలని అధికారులకు తెలియచేశారు. కాయిదమ్మ కుంట చెరువు సుందరీకరణకు తోడ్పాటును అందించాలని, చెరువుల సుందరీకరణకు సహకరించాలని, దశలవారీగా అన్ని చెరువులను అభివృద్ధి చేస్తామని తెలియచేశారు. లింక్ రోడ్లకు, రోడ్ల విస్తరణ పనులకు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశానికి చందానగర్ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇ.నాగిరెడ్డి, టీపీఎస్ రాకేష్, శేరిలింగంపల్లి మండల సర్వేయర్ జగదీశ్వర్, ఇతర అధికారులు హాజరయ్యారు

# మహిళల విద్యా ప్రదాత సావిత్రి భాయి పూలే

- తెరాస నేత పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం





**ఉప్పల్, నవభూమి, మార్చి 10–** తెరాస పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో సావిత్రి భాయి పూలె వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తెరాస పార్టీ నాయకులతో కలసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేష్ ముదిరాజ్ మాట్లాడారు సావిత్రి భాయి పూలె మహిళా విద్యతోనే దేశాభివృద్ధి అని బలంగా విశ్వసించి ఎన్నో మానసిక శారీరక దాడులు ఎదుర్కొని తన ఇళ్ళునే పాఠశాలగా మార్చి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఈ దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయులుగా ఘనత వహించారు. సంఘ సంస్కర్తగా, రచయిత్రిగా గుర్తింపు పొందారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా మహిళలు హక్కుల కొసం పోరాటం రాజీలేని పోరాటం చేశారు. సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించి బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారని ఆమె సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెరాస పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్, పల్లె నర్సింగ్ రావు, గుడి ముధుసూధన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, మాస శేఖర్, అకిటి బాల్ రెడ్డి, విబి నర్సింహా, శనిగరం తిరుమలేష్, ఎడ్ల పరమేశ్వర్, గంధమల్ల బాలరాజు, కల్వల సంతోష్, పాలమాకుల సురేష్, యాసరేని నరేష్ తదితరులు పాల్గొన్నారు

# 3 నెలలుగా వేతనాలు రాక.. పారిశుధ్య కార్మికుల నిరసన

### 3 నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్న పారిశుధ్ద్య కార్మికులు..




**దమ్మాయిగూడ,మార్చి10,(నవభూమి న్యూస్):** గత 3 నెలలుగా తమకు వేతనాలు రావడం లేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పారిశుధ్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని వాపోయారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించకుంటే మా కుటుంబాల జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నించారు. నిత్యం పారిశుధ్య చేపడుతూ స్వచ్ఛతకు కృషి చేస్తున్న తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన రేపు, మాపు అంటూ మూడు నెలలుగా కాలయాపన చేస్తున్నారన్నారు. జీతాలు లేక అవస్థలు పడుతున్నామని, ఏ నెల జీతం ఆ నెలే వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిరుపేదలకు ఆర్థిక భద్రత నిచ్చేది సీఎం సహాయనిధి

**కుత్బుల్లాపూర్ - మార్చి:11(నవభూమి ప్రతినిధి)** చింతల్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు హాజరై 21 లక్షల 46 వేల రూపాయల విలువగల 57 సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భద్రతను ఇస్తుందన్నారు. ఆర్థికంగా సతమతమైతున్న నిరుపేదలకు కాస్త ఉపశమనం కల్పించేందుకు సీఎం సహాయనిది చెక్కులను నేడు లబ్ధిదారులకు అందజేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, అర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుబ్బలలక్ష్మీనారాయణ, సంపత్ గౌడ్, తెలంగాణ సాయి, యేసు, సుధాకర్, నదీమ్ రాయ్, దుర్గా రావు, మహిళ నాయకురాలు సంధ్య లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం మహోత్సవం

■ ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ





**కూకట్‌పల్లి, మార్చి 10, (నవభూమి ప్రతినిధి) :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ లో గల శ్రీ కార్యసిద్ధి గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామి, జంటనాగ, నవగ్రహ సహిత శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయము లో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లం మహేష్, ప్రవీణ్ యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కొంపల్లిలో 2.50 కోట్లతో మంజూరైన

# నూతన రోడ్లను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్









**కుత్బుల్లాపూర్ - మార్చి 10:(నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ప్రజల విన్నపం మేరకు జనవరి 30వ రోజున మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ అపర్ణ కాలనీ,నూజివీడు కాలనీ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడిగా కేవలం 40 రోజులలోనే హెచ్ఎండి ధులతో 2.50లక్షలతో రాయల్ పార్క్ నుండి నూజివీడు బస్ స్టాప్ వరకు నూతన రోడ్లు మంజురైనా సందర్భంగా ఆయాకాలనీలను పర్యవేక్షించారు. అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ.. కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు.. కాలనీవాసులు కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి పది సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకొని మా కాలనీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మా కల నెరవేర్చారాని కొనియాడారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందాన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన రాష్ట్రం ఆగం ఐపోయింది అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చెయ్యాలని చూస్తే సహించేది లేదన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా, కొంపల్లి ప్రజల తరఫున ఇన్చార్జి మంత్రి శ్రీ శ్రీధర్ బాబుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, శివకుమార్ గౌడ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి,గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎర్రోళ్ల కృష్ణ, రాము గౌడ్, ఎత్తిరాజా రావు, కావలి గోపాల్, అంజి ముదిరాజ్, షైక్ ఇబ్రహీం,కాలనీ అధ్యక్షులు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ,సెక్రటరీ మహేష్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు. కొంపల్లి ఈద్గా పునరుద్ధరణను సత్వరంగా పరిష్కరిస్తానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో ముస్లిం సోదరుల విన్నపం మేరకు లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారులి రంజాన్ పండుగ లోపు కొంపల్లి ఈద్గాను పునరుద్ధరించాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాను పరిశీలించడం జరిగింది..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.పవిత్ర రంజాన్ నెల సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పండుగ లోపు ఈద్గా పనులు పూర్తయి మీరు అందరూ ఇక్కడే రంజాన్ పండుగ రోజు ప్రార్థనలు చేసేలా కృషి చేస్తానన్నారు.మున్సిపల్ అధికారులు త్వరలోనే పని పూర్తి చేస్తారన్నారు.. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, షైక్ ఇబ్రహీం, చాంద్ పాషా,ఖదీర్,మహమూద్,మధర్ మియా, పాషా,జబ్బార్,యాసిన్,అక్బర్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు. మైసమ్మ నగర్ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యచరణలో భాగంగా మైసమ్మ నగర్ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కాలనీవాసుల సమస్యలు విని స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బసప్ప గుప్తా,కె రాములు,బి రవీందర్ రెడ్డి,కే శ్రీకాంత్ యాదవ్, ప్రేమ్సాయి,వెంకట్రావు,ప్రేమ్ సాయి,ఎం శ్రీనివాస్ రెడ్డి,సంతోష్,సాయి కిరణ్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# మల్లికార్జున స్వామి జాతర వేడుకలు





**కుత్బుల్లాపూర్ - మార్చి: (నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బాహ దూర్ పల్లిలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భరత్, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు సాదు యాదవ్, సత్యనారాయణ, దాసరి శివ, కుమార్ యాదవ్, శివకుమార్, సగ్గిడి పద్మారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాక్షి టీవీ విలేకరి శర్మను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్



**కుత్బుల్లాపూర్ - మార్చి 10:(నవ భూమి ప్రతినిధి)** ప్రమాదం జరిగిందని తెలియగానే ముందుగా ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించి,గత మూడు రోజులుగా ప్రత్యేక చొరవ చూపించిన సీఐ కి మా మీడియా మిత్రుల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు

# మహిళలను రంగాల్లో రాణించాలి

**ఉప్పల్ - మార్చి 10:(నవభూమి ప్రతినిధి)** ఉప్పల్ పరిధిలోని మల్లాపూర్ డివిజన్లో చిగుళ్ల శ్రీనివాస్ ఆహ్వానం మేరకు మహిళ దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్పేట్ హెచ్.పీ కాలనీ కార్పొరేటర్ ప్రభుదాసు , నాచారం కార్పొరేటర్ శాంతి సైజన్ శేఖర్ జ్యోతి మల్లికార్జున గౌడ్ , పిల్లి నాగరాజు బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు



# జేఎన్టీయూ యూనివర్సిటీలో మహిళా విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ





**కూకట్‌పల్లి, మార్చి 10, నవభూమి ప్రతినిధి:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ఇంజనీరింగ్ కళాశాల మరియు బెంగళూరు కేంద్రంగా ఉన్న అనన్య ఎన్‌జీఓ మధ్య కుదిరిన ఎం ఓ యు ఒప్పందం లో భాగంగా మహిళా విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ చేశారు. సోమవారం జేఎన్టీయూ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన యువ మహిళలను ప్రోత్సహించేందుకు అనన్య సంస్థ 15 ల్యాప్‌టాప్‌లను జేఎన్టీయూహెచ్, యు సి ఈ ఎస్ టి హెచ్ విద్యార్థినిలకు ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు లు గా జె ఎన్ టి యు హెచ్ ప్రొఫెసర్, వైస్ ఛాన్సలర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి, శ్రీమతి మహాలక్ష్మి పార్థసారథి, సీఈఓ, అనన్య, జె ఎన్ టి యు హెచ్, యు సి ఈ ఎస్ టి హెచ్, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ జి. వెంకట నరసింహ రెడ్డి, జేఎన్టీయూహెచ్ యు సి ఈ ఎస్ టి హెచ్ వైస్-ప్రిన్సిపల్, ప్రొఫెసర్ వి. పద్మావతి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ప్రొఫెసర్ కె. సురేష్ బాబు లు హాజరయ్యారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ అనన్య సంస్థ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ కూడా అందిస్తోందని, తద్వారా కళాశాల వృత్తి జీవితాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు తోడ్పడును అందిస్తున్నట్లు వారు తెలిపారు

# పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలి

- జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి
- 'ప్రజావాణి'లో అర్జున్ రెడ్డి కాలనీ, డిఫెన్స్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి10:** పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి వెంటనే అభివృద్ధి చేయాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర రెడ్డి డిమాండ్ చేశారు. చందానగర్ డివిజన్ పరిధిలో గల డిఫెన్స్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, అర్జున్ రెడ్డి కాలనీలకు చెందిన పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకోవాలని సోమవారం ప్రజావాణిలో ఆయా కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కర రెడ్డి మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల క్రితం దొంగ డాక్యుమెంట్లతో ఎల్ఆర్ఎస్ తీసుకొని కబ్జాకు ప్రయత్నిస్తే కాలనీవాసులు అడ్డుకున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కబ్జాదారుల నిర్మాణాలను కూల్చివేసి ఎల్ఆర్ఎస్ ను కూడా రద్దు చేశారని డీసీ దృష్టికి తీసుకు రావడంతో వెంటనే సందర్శించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ కాలనీ అధ్యక్షుడు వెంకటేశం, డిఫెన్స్ కాలనీ అధ్యక్షుడు విఠల్, అర్జున్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రసాద్ రాజు, వెంకటేశ్వర్లు, మహేశ్వర్ రెడ్డి, విజయ్, సాయిబాబు, కుమారస్వామి, ప్రభాకర్, కాలనీవాసులు, పాల్గొన్నారు

# సిఐ నందీశ్వర్ రెడ్డిని కలిసిన వడ్డెర సంఘం నాయకులు

**ఇబ్రహీంపట్నం, మార్చి 10 (నవభూమి ప్రతినిధి):** యాచారం మండలం పోలిస్ స్టేషన్ లో నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నందీశ్వర్ రెడ్డి ని సోమవారం వడ్డెర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వడ్డెరుల యొక్క న్యాయమైన, చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. చట్టాల పరిరక్షణకు అందరి సహకారం అందించాలని వారిని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర యువజన సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి వరికుప్పల



వెంకటేష్, జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్, మండల అధ్యక్షులు గండికోట వెంకటేష్, మండల కమిటీ సభ్యులు గండికోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శివుడిపై చెపులతో అగౌరపర్చే దోషులను వెంటనే అరెస్టు చేయాలి





**కుత్బుల్లాపూర్ -మార్చి 10:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో లోని రంగారెడ్డి నగర్ -గాంధీనగర్ మధ్య ఈ రోజు మధ్యాహ్నం హిందూ దేవాలయాల్లో దొంగతనమే కాకుండా హిందువుల ఆరాధ్య దైవమైన శివుడుపై చెప్పులతో తొక్కే అగౌరపరిచిన వ్యక్తులను ఇప్పటివరకు పట్టుకోకపోవడం శిక్షించకపోవడం బాధాకరం.ఇప్పటికైనా దోషులను తక్షణమే అరెస్టు చేయాలి. హిందువుల సహనాన్ని పరీక్షించవద్ద న్నారు

## షాహాలి బాబా దర్గా మజీద్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - మార్చి 10: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం షాహాలి బాబా దర్గా మజీద్ లో షంషీర్ భాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర,సోదరిమణులు ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందుతారని కొనియాడారు. అల్లా అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నబీమియా,షంషిర్, ఆరిఫ్, అసిఫ్, మొయిన్,మేరాజ్, ఖలీద్, జహీర్భాయ్మెహరాజ్, అలీ, మొయిజ్,సోహెల్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## నిక్షిప్త చిట్ ఫండ్ డైరెక్టర్ల అరెస్ట్

**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి10:** కొంతకాలంగా నగరంలోని ప్రవేటు చిట్స్ నిర్వహిస్తు రెండు కోట్లకు పైగా మోసం చేసి చిట్టి బాధితుల నుండి తప్పించుకొని తిరుగుతున్న చిట్ ఫండ్ డైరెక్టర్లు సంగిశెట్టి కరుణాకర్, మూల ఉమామహేశ్వర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. సుమారు 42 మంది చిట్టి బాధితులకు ఇవ్వవలసిన 2 కోట్ల 17 లక్షల రూపాయలు ఇవ్వకుండా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకొని తిరుగుతున్నారని, ఇటీవల మరిపెడ బంగ్లా కు చెందిన భూక్య శ్రీనివాస్ అనే బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

## నిజాంపేట్‌లో ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో

# రెవెన్యూ అధికారుల విఫలం

■ నిజాంపేట్ కమిషనర్‌పై సిపిఐ నాయకుల ఆగ్రహం



**కుత్బుల్లాపూర్ - మార్చి 10:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగే ప్రభుత్వ స్థలాల కబ్జాలను, అక్రమ నిర్మాణాల, అక్రమ షెడలను అరికట్టాలని, సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యక్రమంలో జరిగే ప్రజావాణిలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ డీ.విజయందర్ రెడ్డి కి పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి ముఖ్య అధితిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చూసిన కబ్జాలే దర్శనం ఇస్తున్నాయి అని, ప్రభుత్వ భూముల కబ్జాలను ఆపే విషయంలో రెవిన్యూ అధికారులు పూర్తిగా విఫలమాయ్యారు.. నిజాంపేట్లో అనేక ప్రాంతాలలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురిఅయింది అని, ప్రభుత్వ భూమి కబ్జా అయితున్న చూస్తున్నారే తప్ప కాపాడే పాపాన పోవడంలేదు మొండి పడ్డారు.. కనీసం ప్రజలకు ఉయోగపడే కమ్యూనిటీ హాల్, గ్రంధాలయం, లాంటి ప్రజల అవసరానికి ఉపయోగపడే విదంగా చర్యలు తీసుకోవడం లేదు అని ఇందులో మున్సిపల్ అధికారులు, రెవిన్యూ అధికారులు పూర్తి విఫలం అయ్యారు అని అన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ షాబీర్ అలీ ని ప్రభుత్వ స్థలం కబ్జా అవుతుందని.ఒక కమ్యూనిటీ హాల్ కట్టండి అంటే బడ్జెట్ లేదు అంటారు. అదే మున్సిపల్ పర్మిషన్ లేకుండా బహుళ అంతస్థులు, అక్రమ షెడ్లు వేసిన పట్టించుకోరు. దీనిని బట్టి అర్థం అవుతుంది వారి వైఖరి ఏంటో వారు ఎటువైపు వున్నారో అని అన్నారు. అలాగే ధనవంతులు రోడ్డు కబ్జా చేసిన, రోడ్డును ఆక్రమించి అడ్డంగా మెట్లు, చెట్లు పెట్టిన పట్టించుకోరు. అదే పేద ప్రజలు రోడ్డు పై కొద్దిగా జరిగితే పోలీస్ బందోబస్తూ పెట్టిమరీ కూల్చివేస్తారు. ఉదాహరణతో చెపుతున్ననిజాంపేట్ సర్వే నెంబర్ 90,94 నుండి రాజధాని స్కూల్ వరకు వెళ్లే దారిలో గతంలో విశాలమైన రోడ్డు ఉండేది అది ఇప్పుడు కబ్జాకి గురైంది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం స్కూల్ బస్సులతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. గతంలో పిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ సిబ్బంది వచ్చి తొలిగించారు. ఇప్పుడు మళ్ళీ అదే ప్రాంతంలో కట్టారు కనుక గతంలో ఉన్నట్లు విశాలంగా చేయండి అని ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఇప్పుడు వున్న అధికారులు పట్టించుకోవడం లేదు అని అన్నారు. ప్రభుత్వ ఉద్యగంలో పని చేసే ఉద్యోగులు రాజ్యాంగభద్ధంగా, రాజ్యాంగానికి లోబడి పని చేయాలని అన్నారు . రాజ్యాంగన్ని అమలు చేసే పద్ధతిలో తేడా ఉండకూడదు అని, రాజ్యాంగం ధనవంతులకు, ఒక విదంగా, పేదవారిని ఒక విదంగా చూడరాదు అని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన అధికారులు రాజకీయ నాయకులుగా మారుతున్నారు. అని అన్నారు. కనుక వెంటనే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలు, కబ్జాల పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున్న నిరసనలు చేస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈశ్వర్, యాదయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి

■ బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రాజు

■ మస్జీద్-ఏ-మహమ్మదీయ, గౌతమ్ నగర్‌లో సీసీ కెమెరాలతో పాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

■ నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలే కీలకం





**కూకట్ పల్లి, మార్చి 10, (నవభూమి ప్రతినిధి) :** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మస్జీద్-ఏ-మహమ్మదీయ, గౌతమ్ నగర్ లో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలతో పాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ను మస్జీద్ ఆవరణలో ఎస్ఐ రాంనారాయణ్ తో కలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు చేసేవాళ్లు కూడా భయపడుతారన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. నేరాల నియంత్రణ కే సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన మస్జీద్-ఏ-మహమ్మదీయ పేదలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ పెద్దలు మాకసూద్, సయ్యద్ గౌస్, అజ్మీర్, ముజీబ్, అజీమ్, నజీర్ ఖాన్, కైసర్, ఫిరోజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాములు వారిని దర్శించుకున్న ఏలూరి శ్రీనివాసరావు



**భద్రాచలం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ మరియు గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు రామాలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ భాషా వారి కార్యవర్గం మరికొంతమంది ఉద్యోగస్తులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగస్తులు అందరూ కూడా ఐక్యమత్యంతో ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అని తెలుపుతూ, టిఎన్జీవోస్, టీజీవోస్ మరియు ఆలయ ఉద్యోగస్తులకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ తదితర శాఖ ఉద్యోగస్తులు కూడా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# జగత్గిరిగుట్ట పరిధిలోని మైసమ్మ నగర్ బి - బ్లాక్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్- మార్చి 10: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 126 డివిజన్ జగత్గిరిగుట్ట పరిధిలోని మైసమ్మ నగర్ బి -బ్లాక్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు . బస్వప్ప , జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, కోశాధి కారి శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, సంతోష్, రాములు, సాయి ,ప్రేమ్ గార్లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఈ రోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, బుచ్చి రెడ్డి పాల్గొన్నారు

# గొలుసు దొంగ అరెస్టు

## నిందితునుంచి 2 తులాల స్వాధీనం, నిందుతుడు నాని పెట్టుకున్న పోలీసులకు రివార్డులు









**కుత్బుల్లాపూర్ - మార్చి 10:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని ఫిర్యాదు అందిన 12 గంటల్లోపు అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీబీ శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు.ప్రగతి నగర్ రాజు గృహకల్ప లో నివాసముండే మూడల ప్రవీణ్ కుమార్ స్విగ్గి జొమాటోలో పనులు చేస్తూ జీవనం సాగించేవాడు శనివారం రాత్రి 10 గంటల సమయంలో కెల్లా బాలమ్మ రాజు గృహకల్పలో నడుచుకుంటూ వెళ్తుండగా నడుచుకుంటూ వచ్చి మెడలో రెండున్నర త్రాల బంగారు పుస్తెలతాడును తెంచుకొని పరారయ్యాడు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి నిధితులని 12 గంటల లోపు అరెస్ట్ చేశారు అతని వద్ద నుంచి రెండు తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకొని అతన్ని రిమాండ్కు తరలించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్న సిబ్బందికి రివార్డ్ లు అందజేసారు

# కబ్జాకు గురైన స్థలం ఎవరి చేతిలోకి పోయిందో సర్వే చేసి తేల్చాలి

- రెవెన్యూ అధికారులను ఆదేశించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్
- ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హస్మత్ పేట్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి బండి విస్తృతంగా పర్యటన
- సర్వేనెంబర్ 1లో ఉన్న 108 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కేవలం 2 ఎకరాలు మాత్రమే మిగిలిందని స్థానికుల ఫిర్యాదు
- మల్లన్న దేవాలయం నిర్మించాలని స్థానిక యాదవ సోదరుల విన్నపం





**కూకట్‌పల్లి, మార్చి 10, (నవభూమి ప్రతినిధి) :** ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని, కబ్జాకు గురైన స్థలం ఎవరి చేతిలోకి పోయిందో సర్వే చేసి తేల్చాల్సిందిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో గల హస్మత్ పెట్ లో సోమవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు ప్రస్తావించిన సమస్యలపై ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముందుగా డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ 1 లో ఉన్న 108 ఎకరాల ప్రభుత్వ స్థలానికి గాను ప్రస్తుతం కేవలం రెండు ఎకరాలు మాత్రమే ఉందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై వెంటనే ఎమ్మార్వో ఆర్డీవోలతో ఆయన మాట్లాడారు. మిగిలిన స్థలంలో స్థానిక ప్రజల అవసరాల మేరకు కమ్యూనిహాలు ఇతర అవసరాల కోసం కేటాయించాలని సూచించారు. వడ్డెర బస్తి స్మశాన వాటికలో కనీస అవసరాలు అయిన బోరు, స్నానాలగది ఏర్పాటు చేయాలని సంబంధిత ఈఈకి సూచించారు. అనంతరం అంజయ్య నగర్ లో ఖాళీగా ఉన్న 2వేల గజాల స్థలం నో కబ్జా కాకుండా కాంపౌండ్ వాల్ కట్టడం జరుగుతుందన్నారు. ఆంజనేయ నగర్ లో సర్వేనెంబర్ 57 లో ఉన్న స్థలంలో యాదవ సోదరులకు మల్లన్న దేవాలయం నిర్మించాలని స్థానికులు కోరారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, మల్లికార్జున యాదవ్, రాజేందర్, అస్లాం, అంజాద్, లక్ష్మయ్య విజయలక్ష్మి శ్రావణి పాల్గొన్నారు.

# 187 రకాల టీలతో అదరహో అనిపించిన అతివలు

- రుచికరమైన ఛాయ్ పెట్టి.. లక్షలు గెలుచుకున్న విజేతలు
- మహిళామణులకు వీడియో సందేశాన్ని పంపిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి





**హైదరాబాద్, 10, మార్చి (నవభూమి):** పది కాదు.. ఇరవై కాదు.. ఏకంగా 187 రకాల టీలు నోరూరించాయి. ఛాయ్ ఘుమఘుమలు, అద్భుతమైన రుచులు మనసు దోచాయి. హై బిజ్ టీవీ నిర్వహించిన తెలంగాణ టీ ఛాంపియన్ షిప్ - 2025 దీనికి వేదికైంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని హెచ్.ఐ.సి.సి నోవాటెల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగ్యనగరం నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది మహిళలు ఇందులో పాల్గొని ఈవెంట్ ను విజయవంతం చేశారు. సవ్యసాచి ఘోష్ (స్పెషల్ చీఫ్ సెక్రెటరీ - పశు సంవర్ధక శాఖ), శశి కుమార్ (ఫౌండర్ సీఈవో - అక్షయకల్ప ఆర్గానిక్), కిరణ్ కుల్ కర్ణి (హెడ్ బీటీఎల్ మార్కెటింగ్ - అక్షయకల్ప ఆర్గానిక్), కరుణా గోపాల్ (ప్రెసిడెంట్ - ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్), సయ్యద్ ఇర్ఫాన్ (సుభాన్ బేకరీ ఎండీ), జాకి పటేల్, జాకిర్ పటేల్ (డైరెక్టర్స్ - ఏ1 టీ కంపెనీ), శేఖర్ పుట్ట (తెనాలి డబుల్ హార్స్ సీఓఓ), ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ తెలుగు నౌ), డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు తెలంగాణ టీ ఛాంపియన్ షిప్ - 2025లో పాల్గొన్నారు. మన దేశంలోనే హైదరాబాద్ నగరం టీకి చాలా ప్రాధాన్యమిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. టీని ఎగుమతి చేసే దేశాల్లో భారత్ ముందజంలో నిలుస్తోందని గుర్తు చేశారు. తెలంగాణ టీ ఛాంపియన్ షిప్ నకు టీ బోర్డ్ ఆఫ్ ఇండియా సహకారాన్ని అందించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. హాస్పిటాలిటీ, కమర్షియల్ బిజినెస్ తో పాటు ఛాయ్ తయారు చేసే హోటల్స్, రెస్టారెంట్స్ లో పురుషులు ముందున్నారని... మహిళలు కూడా వీటిలో చేరేందుకు చొరవ చూపాలని సూచించారు. అలా అయితే వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. హై బిజ్ టీవీ తెలంగాణ టీ ఛాంపియన్ షిప్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ కిషన్ రెడ్డి వీడియో సందేశాన్ని పంపారు. ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక, ఈ పోటీకి మొత్తం 187 మంది మహిళలు హాజరై రకరకాల ఛాయ్ పెట్టారు. అల్లం, బెల్లం, శొంఠి, వనమూలికలు, లెమన్ గ్రాస్, చెరకు, ఇప్ప పువ్వు, తేనే, రోజ్, వేపాకు, ధనియాలు, మలాయ్.. ఇలా పలు విధాలుగా వాటిని తయారు చేశారు. మొత్తం 14 రౌండ్లలో తెలంగాణ టీ ఛాంపియన్ షిప్ జరిగింది. కాంపిటీషన్ లో పాల్గొన్న మహిళలు పెట్టిన ఛాయ్ ని 15 మంది జడ్జీలు టేస్ట్ చేసి.. పాయింట్లు కేటాయించారు. వాటి ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు, సెకండ్ ప్రైజ్ రూ. 50 వేలు, మూడో బహుమతి 25 వేలు అందించారు. అలాగే ఐదుగురు విన్నర్స్ కు తలో 5 వేల రూపాయల క్యాష్ ప్రైజ్ దక్కింది. వీరితో పాటు లక్కీ డ్రా తీసి మరో 25 మందికి ప్రైజెస్ ఇచ్చారు.

**విజేతల వివరాలు:**

లక్ష రూపాయలు - మాధవి

50,000/-రూపాయలు సంగాని

25,000/-రూ టి జ్యోతి

హై బిజ్ టీవీ తెలంగాణ టీ ఛాంపియన్ షిప్ కార్యక్రమంపై సవ్యసాచి ఘోష్ స్పందించారు. హైదరాబాదీలకు ఛాయ్ అంటే ఎంతో ఇష్టమని ఆయన చెప్పారు. ఇంత మంది మహిళలు ఒకే చోట చేరి టీ తయారు చేయడం గొప్ప విషయమని తెలిపారు. ఇంత మంచి ప్రోగ్రాం నిర్వహించిన హై బిజ్ టీవీని ప్రశంసించారు. అటు, లండన్‌లో బీర్ ఫెస్టివల్ ఎంతో ఫేమస్ అని.. దాన్ని టీ ఛాంపియన్ షిప్ గుర్తు చేసిందని కరుణా గోపాల్ చెప్పారు. కొత్త కొత్త వెరైటీల ఛాయ్‌లు ఇక్కడ తయారవడం సంతోషకరమని తెలిపారు. ఇక, టీ ఛాంపియన్ షిప్‌లో ప్రథమ స్థానంలో నిలవడం ఆనందంగా ఉందని మాధవి పేర్కొన్నారు. తాను గెలుచుకున్న లక్ష రూపాయలను పేదలకు విరాళంగా ఇస్తానని ప్రకటించారు.